www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -314 బుధవారం 29 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పక్కా ప్లాన్‌తో ఒక్కడే చేశాడు

**మీర్‌పేట్ హత్యకేసులో భర్తగురుమూర్తి అరెస్టు**

**చంపి నాలుగు భాగాలుగా కట్ చేశాడు**

**నిందితుడికిపశ్చాత్తాపం లేదు :**

**హత్యమమ్మల్నేనివ్వెరపోయేలా చేసింది**

**:రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు**



ఎల్బీనగర్ జనవరి 28 ప్రజావినికిడి:
సంచలనం సృష్టించిన మీర్‌పేట్ హత్యకేసు నిందితుడు గురుమూర్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. గురుమూర్తి భార్య వెంకటమాధవిని కిరాతకంగా హత్యచేసి, మృతదేహాన్ని ముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడికించిన సంగతి తెలిసిందే. ఎముకలను బూడిద చేసి చెరువులో పడేశాడు. తరువాత ఏమి తెలియనట్లు మాధవి తల్లితో కలసి గురుమూర్తి జనవరి 16 న మీర్‌పేట్ ఠాణాలో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఎల్బీనగర్ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు ఇతర పోలీసు అధికారులతో **మిగతాది2లో...**



# హామీలపై కాంగ్రెస్‌ను నిలదీయాలి..!!

**నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ**

**జిల్లాలో వరి ఉత్పత్తిని పెంచేలా చేసిన కెసిఆర్**

**రైతుబంధు ఉంటే కెసిఆర్‌ను గుర్తుంచుకుంటారన్న కుళ్లు**

**రైతుభరోసా పేరుతో కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోంది**

**నల్లగొండలో ఇదో విజయోత్సవ సభలా ఉంది**

**నల్లగొండ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు**



నల్గొండ,జనవరి 28 ప్రజావినికిడి:
ఆనాడు నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ అని బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఈ జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ ఏం చేశారని అసెంబ్లీలో ఓ మంత్రి అడిగారన్న ఆయన.. వరి ఉత్పత్తిలో జిల్లాను నెంబర్ వన్ చేశారని చెప్పారు. ఇక్కడికి గోదావరి జలాలలను తరలించిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. నల్గొండ క్లాక్‌టవర్ కూడలిలో భారాస రైతు మహా ధర్నాలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సహా పలువురు ముఖ్య నేతలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. తొలుత నాగార్జున కళాశాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అక్కడి నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... **మిగతాది2లో...**

## వచ్చే నెలలో మోదీ అమెరికాలో పర్యటిస్తారు: ట్రంప్

**మోదీతో ఫోన్ కాల్ తర్వాత మీడియాతో అమెరికా ప్రెసిడెంట్**

**భారత ప్రధానితో ఫోన్ లో సుదీర్ఘంగా మాట్లాడానని వెల్లడి**

**రెండు దేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని వివరణ**



జనవరి 28 ప్రజావినికిడి:
భారత ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే నెలలో అమెరికాలో పర్యటిస్తారని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కు అభినందనలు తెలిపేందుకు మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ట్రంప్, మోదీల మధ్య సుదీర్ఘ సంభాషణ జరిగింది**మిగతాది 2లో...**

## నేడు ఇస్రో మిషన్ ఏ100 ప్రయోగం!



అమరావతిజనవరి 28 ప్రజావినికిడి:
స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ, అత్యంత్తమ భారత అంతరిక్ష పరిశోధన సంస్థగా ఎదిగిన ఇస్రో.. తన 100వ ప్రయోగాన్ని బుధవారం చేపట్టనుంది. రాష్ట్రం లోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6.23 గంటలకు జీఎస్ ఎల్వీ-ఎఫ్15 రాకెట్ నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి ఎగరనుంది. దేశీయంగా తయారు చేసిన ఈ క్రయోజనిక్ రాకెట్ ద్వారా.. **మిగతాది2లో...**

## వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

**తెలంగాణకు భారీగా పెట్టుబడులు రాక**

**దావోస్ ఒప్పందాలతో**

**రూ.1.80లక్షల కోట్ల పెట్టుబడులు**

**స్కిల్ వర్సిటీ కోసం సింగపూర్‌తో ఒప్పందం**

**పెట్టుబడులపై కొందరు వక్రభాష్యాలు**

**రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారాలు**

**మంత్రులతో కలసి మీడియా సమావేశంలో సిఎం రేంవత్ రెడ్డి**



**హైదరాబాద్** జనవరి 28 ప్రజావినికిడి:
తమ ప్రభుత్వం సాధించిన విజయాల్లో దావోస్ ఒప్పందాల సాధన అతి పెద్దదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్ సదస్సు ద్వారా దాదాపు రూ. 1.80లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినట్టు చెప్పారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. అయితే కొందరు దీనిని జీర్ణించుకోలేక వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. సచివాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఎం ర ఏవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ప్రభుత్వంపై కొందరు చేసిన దుష్ప్రచారం పటాపంచలు అయ్యింది. ప్రభుత్వంపై, రాష్ట్రంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులకు చాలామంది ముందుకు వచ్చారు. ఈ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచుతూ అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని సీఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది మా ప్రభుత్వం సాధించిన కీలక విజయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. దావోస్ పర్యటనతో రూ. 1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని చెప్పుకొచ్చారు. ఇది నిరంతర పక్రియ అని చెప్పారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు.

## ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

- **టెంపుల్ టూరిజం పట్ల నిర్లక్ష్యం**
- **ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలే ప్రోత్సహిస్తాం**
- **ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి**
- **ఇది సినిమా షూటింగ్‌లకు అద్భుతమని చెప్పిన నటుడు చిరంజీవి**

రంగారెడ్డి,జనవరి 28 ప్రజావినికిడి:
ప్రకృతి రమణీయతకు మారుపేరుగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏటా కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది. తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం. త్వరలో విధివిధానాలు ఖరారుచేస్తాంఅని సీఎం అన్నారు. రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో




## హైదరాబాద్ శివార్లలో రెండు ఐటి పార్కులు

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

2లో.



## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ

**తొలిసారి దళితుడికి పార్టీ రాష్ట్రపగ్గాలు**



2లో.

# ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

(మొదటి పేజి తరువాయి)

ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు ఉన్నాయి. ఎక్స్ పీరియం పార్కులో రూ.లక్ష నుంచి రూ.3.5కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్ పీరియంను తీర్చిదిద్దారు. దీనిలో వివిధ ఆకృతుల్లో రాక్ గార్డెన్‌ను సిద్ధం చేశారు. 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. రూ.150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతంగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. 'అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. మందిరాల దర్శనాల కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం. అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదన్నారు. ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం. పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం అన్నారు. ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.. అనంతరం నటుడు చిరంజీవి మాట్లాడుతూ రాందేవ్‌ను కొనియాడారు. 'పొద్దుటూరు ప్రదేశం నాకు ముందే తెలుసు. నేను ఇల్లు కట్టుకున్నప్పుడే రాందేవ్ నాకు కొన్ని విదేశీ మొక్కలు ఇచ్చారు. మా ఇంటి వద్ద పెరిగిన మొక్కలను చూస్తే చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. మన హైదరాబాద్‌లోనే ఇలాంటి మొక్కలను రాందేవ్ తీసుకురావడం అభినందనీయం. ఆయన వ్యాపారవేత్తగా కాకుండా కళాకారుడిగా కనిపించారు' అని చిరంజీవి అన్నారు. ఎక్స్‌పీరియం పార్కు హైదరాబాద్‌కు తలమానికం అవుతుందని, ఒక కళాఖండంగా మిగిలిపోతుందని చిరంజీవి అన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు ఇలాంటి మొక్కలు, కళాకృతులు చూస్తుంటాం. ఇండియాకు తీసుకెళ్తే బాగుండని అనిపించేది. ఇక్కడ హైదరాబాద్ శివారులో అవి లభిస్తున్నాయంటే, చాలా ఆనందంగా ఉంది. మా ఇంటి దగ్గర నేను రోజూ కూర్చొనే ప్రదేశంలో బయటకు కనపడకుండా ఫెన్సింగ్‌లా డిజైన్ చేయమంటే, రాందేవ్ అద్భుతంగా చేసి ఇచ్చారు. నా ఇంటి చుట్టూ చాలా చక్కని చెట్లు పెట్టుకున్నా. రాందేవ్ 'కొత్తగా మొక్కలు వచ్చాయి చూస్తారా' అని అడుగుతూ ఉంటారు. ఒకప్పుడు వాటి ధరలు



వేలు, లక్షల్లో ఉండేవి. ఇప్పుడు కోట్లలో ఉంటున్నాయి. అసలే నా సంపాదన అంతంత మాత్రంగా ఉంది. కొనలేనేమో అనిపించింది. గౌరవ ముఖ్యమంత్రితో ఇక్కడకు వచ్చి, చూస్తే ఇవన్నీ కొనేయాలనిపిస్తోంది' 'ఇలాంటి వాటిని పెట్టాలంటే వ్యాపార దృక్పథం ఉంటే సరిపోదు. అందుకే రాందేవ్‌లో ఒక ఆర్టిస్ట్‌ను చూస్తా. మొక్కలపై అంత ఇష్టం లేకపోతే దాదాపు పాతికేళ్లు ప్రయోగాలు చేస్తూ, విదేశాల్లో ఉన్న అరుదైన మొక్కలను సైతం ఇక్కడకు తీసుకొచ్చి, ఇది సాధ్యమే అని నిరూపించారు. ఎక్స్‌పీరియంలోని శిలాకృతులు మన హైదరాబాద్‌కు అందం తీసుకొస్తాయి. డబ్బులు, స్థలం ఉంటే ఎవరైనా రియల్ ఎస్టేట్ చేద్దామని అనుకుంటారు. ప్రభుత్వ



అనుమతి తీసుకుని, పెద్ద మల్టీస్టోర్ బిల్డింగ్ కడితే, తరాలు నిలిచిపోతుంది. కానీ, రాందేవ్ తన మదిలో ఉన్న దాన్ని వాస్తవంలోకి తీసుకొచ్చారంటే నిజంగా హ్యాట్సాఫ్. 'ఇది షూటింగ్స్‌కు ఇస్తారా రాందేవ్' అని అడిగితే, 'ఫస్ట్ మీ మూవీ షూట్ అయితే ఇస్తా' అన్నారు. ఇప్పుడు కొత్త హీరోయిన్‌ను తీసుకొచ్చి స్టెప్పులు వేయాలంటే ఈ ఎండలో ఎలా ఉంటుందో. వచ్చే శీతాకాలంలో చూద్దాం. ఈలోగా వర్షాలు పడి, మరింత పచ్చదనం పెరుగుతుంది. ఒకట్రెండు ఏళ్లలో కంటికి ఇంపుగా ఉంటుంది. ప్రభుత్వం కూడా రాందేవ్ ఆలోచనలకు సహకారం అందించి, టూరిజం అభివృద్ధికి కృషి చేస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఎక్స్‌పీరియం హైదరాబాద్‌కు అద్భుతమైన ల్యాండ్ మార్క్ అవుతుంది. హైదరాబాద్ ఇల్లు అనుకుంటే, ఇంట్లో చక్కని పెయింటింగ్ పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఈ రోజు ఎక్స్‌పీరియం అలాంటిది' అని చిరంజీవి అన్నారు.

# హామీలపై కాంగ్రెస్‌ను నిలదీయాలి

(మొదటి పేజి తరువాయి)

' రైతు బంధు కింద కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రూ.73 వేల కోట్లు ఇచ్చింది. నల్గొండ బిడ్డలు జీవచ్ఛవంగా మారడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం అవుతుందని కేసీఆర్ ఎప్పుడో చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా రైతుబంధు నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు.రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తే ఆయనను ఎవరూ దేకరని, ఆ పథకాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ పేరే నిలబడుతదనే భయం సీఎం రేవంత్ రెడ్డి లో ఉన్నదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అందుకే రైతుబంధు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఇప్పుడు స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల కోసం రేవంత్ మళ్లీ రైతుభరోసా నాటకం ఆడుతున్నాడని, ఎన్నికలు అయిపోంగనే రైతుబంధు మళ్లీ బందేనని ఆయన విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను జనం నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అన్ని పంటలకు క్వింటల్‌కు రూ.500 బోనస్ ఇస్తమన్నడు. మరె ఎవరికన్నా బోనస్ పైసలు పడ్డయా..? ఇప్పుడు మాట మార్చి సన్నవడ్లు పండిస్తెనే బోనస్ ఇస్తం అంటున్నరు. ఇగ వ్యవసాయ మంత్రి అయితే సన్నవడ్లకు బోనస్ ఇచ్చుడు బాగుంది, రైతు భరోసా అక్కెరే లేదని రైతులే చెప్తున్నరు అంటున్నడు. ఇప్పుడు ఎన్నికలు ఉన్నయ్ కాబట్టి రైతుభరోసా ఇస్తం అని నాటకమాడుతున్నరు. ఈ నాటకాలను మీరు గమనించాలె. ఎన్నికలు అయిపోంగనే రైతు భరోసా కూడా బందైతది' అని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పుడు ఆరోగ్య శ్రీ అంటే వైఎస్ఆర్ యాదికొస్తరు. రైతుబంధు అంటే కేసీఆర్



గుర్తుకొస్తరు. అందుకే రైతుబంధు ఇస్తే కేసీఆర్‌కే పేరు వస్తదని, ఆయనను ఎవరూ దేకరని రేవంత్‌రెడ్డి భయపడుతున్నడు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని మీరు ఇక్కడ గమనించాలె అని అన్నారు. రైతుభరోసా పేరుతో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం.. ఇప్పుడు రైతులకు ఒక్కో ఎకరానికి రూ.17,500 బాకీ ఉన్నడు. కాంగ్రెసోళ్లు ఇప్పుడు మళ్లా ఓట్లు అడగడానికి వస్తరు. అప్పుడు ఈ బాకీ డబ్బులు అడుగుండ్రి. రుణమాఫీ ఏమైందని అడుగుండ్రి. ఏమైంది బోనస్ అని అడుగుండ్రి. ఆరుగ్యారంటీలు ఏమైనయని నిలదీయుండని కేటీఆర్ నల్లగొండ రైతులను కోరారు. రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు పెద్దపెద్ద మాటలు చెప్పిండని, అధికారంలోకి వచ్చినంక ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదని కేటీఆర్ విమర్శించారు. రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ సర్కారు అట్టర్‌ప్లాప్ అయ్యిందన్నారు. అసెంబ్లీలో ఇదే విషయమై నిలదీస్తే రేవంత్ రెడ్డి నోరు మెదపలేదన్నారు. ఇప్పటికీ రుణమాఫీకి ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.12 వేల కోట్లు కూడా దాటలేదన్నారు. 'ఇప్పుడు గ్రామ సభల్లో అధికారులను రైతులు నిలదీస్తున్నరు. ఏమాయె రుణమాఫీ అంటే సమాధానం లేదు. ఏమాయె ఆరు గ్యారంటీలు అంటే సమాధానం లేదు. కేసీఆర్ బిచ్చమేసినట్టు రూ.10 వేలే ఇస్తున్నడూ.. నేను రూ.15 వేలు ఇస్తా అని రేవంత్ రెడ్డి చెప్పిండు. మరె ఇస్తున్నడా రూ.15 వేలు..? ఆఖరికి రూ.12 వేలు ఇయ్యాలని నిర్ణయం జేసింద్రు. పైగా అది చారిత్రాత్మక నిర్ణయం అని అంటున్నడు. మోసం చేసుడు గూడా చారిత్రాత్మకమేనా అంటూ కెటిఆర్ ఎద్దేవా చేశారు. జనవరి 26 రాత్రి నుంచే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు పడుతాయని చెప్పాడని, కానీ ఇంతవరకు రైతు భరోసా డబ్బులు రాలేదని ఆయన ఆరోపించారు. నల్లగొండ బిడ్డలు జీవచ్ఛవాలుగా మారడానికి కారణమే కాంగ్రెస్. నల్లగొండ రైతుల అవస్థకు కారణమే కాంగ్రెస్. మిమ్మల్ని మోసం చేయడానికే కాంగ్రెస్ నేతలు కొత్త వేషాలు వేసుకుని ఎన్నికలకు వచ్చింద్రు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింద్రు' అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ లో విద్యార్థులు గొడ్డు కారంతో అన్నం తినాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఐటీ టవర్ కళ తప్పిందని విమర్శించారు. తన రాక సందర్భంగా నల్లగొండ ప్రజల ఆదరణ చూస్తుంటే.. తాను రైతు ధర్నాకు వచ్చినట్లు లేదని, విజయోత్సవ ర్యాలీకి వచ్చినట్లు ఉందని అన్నారు.వెంకట్‌రెడ్డి వచ్చినంక అండ్ల ఎవలన్న ఉన్నరో.. లేకుంటే తాగుబోతుల అడ్డా అయిందోగానీ, మొత్తానికైతే ఐటీ టవర్ కళ తప్పింది' అన్నారు. ఒక విజయోత్సవ ఊరేగింపు జరిగినట్లుగా ఉంది. భారీగా ధర్నాకు తరలివచ్చిన నల్లగొండ రైతు బిడ్డలకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నా' అని కేటీఆర్ చెప్పారు.

# పక్కా ప్లాన్‌తో ఒక్కడే చేశాడు

(మొదటి పేజి తరువాయి)

కలసి మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. వెంకటమాధవి హత్యకేసు దర్యాప్తులో ఆధారాలు సేకరించేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు. ఒక మనిషిని ఇంత క్రూరంగా చంపుతరా? అని మేమే నివ్వేరపోయామన్నారు. భార్యను ఇంత దారుణంగా హత్య చేసినా నిందితుడిలో పశ్చాతాపం లేదని, క్షణికావేశంలో జరిగిన హత్యకాదని , పథకమే ప్రకారమే హత్య చేశాడ న్నారు.

'సంక్రాతి పండుగకు మాధవి, గురుమూర్తి తమ పిల్లల్ని తీసుకుని బంధువుల ఇంటికి వెళ్లారు. 15న పిల్లల్ని బంధువుల ఇంటి వద్ద వదిలేసి రాత్రి 10.41 నిమిషాలకు ఇద్దరు ఇంటికి చేరుకున్నట్లు సీసీ టీవి పుటేజీలో గుర్తించాం. 16న ఉదయం 8 గంటలకు ఆమెతో అకారణంగా గొడవ పెట్టుకుని ఘర్షణకు దిగాడు. మాధవి తలను గోడకేసి కొట్టి కింది పడిపోయిన తరువాత గొంతు నులిమి హతమార్చాడు. ఇంట్లో ఉన్న కత్తితో కాళ్లు, చేతులు, శరీరం, తల నాలుగు భాగాలుగా కట్ చేశాడు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మృతదేహన్ని ముక్క ముక్కలుగా చేశాడు. వాటర్ హీటర్‌తో నీళ్లు మరిగించి శరీర భాగాలను ఉడకబెట్టాడు. వాటిని పొయ్యిపై పెట్టి కాల్చి రోకలి బండతో ఆ భాగాలను దంచి పొడి చేశాడు. ఆ పొడిని ప్లాస్టిక్ బకెట్‌లో పెట్టుకుని జిల్లెలగూడ చెరువులో పోశాడు. ఇంట్లో మొత్తం అనవాళ్లు లేకుండా చేసి బంధువుల ఇంటికి వెళ్లి పిల్లల్ని తీసుకుచ్చాడు.

పిల్లలు అమ్మ ఏది అని అడిగితే ఎక్కడికో వెళ్లిందని చెప్పాడు. పిల్లలు ఇక్కడ ఉంటే సాక్షాలు దొరుకుతాయనే అనుమానంతో వారిని బంధువుల ఇంటి దగ్గర వదిలివచ్చాడు. భార్యను చంపిన గురుమూర్తిలో కొంచమైనా పశ్చాతాపం లేదు. హత్య కేసులో నిందితుడు వాడిన స్టవ్, కత్తి, రోలర్ స్టోన్, బకెట్, వాటర్ హీటర్, రూమ్ ఫ్రెషనర్, యాసిడ్ బాటిల్, డోర్ మ్యాట్, స్క్రాప్ బకెట్, సర్ఫ్ ప్యాకెట్, బ్లాక్ కలర్ షర్ట్, మృతిరాలి డ్రెస్, రెండు చరవాణిలతో సహా మొత్తం 16 వస్తువులను సీజ్ చేశారు.ం

# వచ్చే నెలలో మోదీ అమెరికాలో పర్యటిస్తారు: ట్రంప్

(మొదటి పేజి తరువాయి)

మోదీతో ఏం మాట్లాడారని అమెరికా మీడియా ప్రశ్నించగా ట్రంప్ స్పందిస్తూ.. మోదీ తనకు చిరకాల మిత్రుడని, ఇండియా అమెరికాల మధ్య సత్సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మోదీని వైట్ హౌస్ కు ఆహ్వానించానని, బహుశా వచ్చే నెలలో ఆయన అమెరికా వస్తారని ట్రంప్ వివరించారు.కాగా, మోదీ, ట్రంప్ మంచి స్నేహితులు. ట్రంప్ తన మొదటి పదవీ కాలంలో చివరి విదేశీ పర్యటనను భారత్ లోనే చేయడం విశేషం. 2020 ఫిబ్రవరిలో ట్రంప్ అహ్మదాబాద్ లో పర్యటించారు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఈ నెల 21న ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన విదేశీ అధినేతలు ట్రంప్ కు ఫోన్ లో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# నేడు ఇస్రో మిషన్ ఏ100 ప్రయోగం!

(మొదటి పేజి తరువాయి)

ఎన్వీఎస్-02 అనే శాటిలైట్‌ను ఇస్రో అంతరి క్షంలోకి పంపించనుంది. అయితే ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ మంగళవారం తెల్లవారు జామున 2.52 గంటలకు ప్రారంభం అయింది. 27 గంటల పాటు కొనసాగ నున్న ఈ కౌంట్‌డౌన్.. రేపు ఉదయం 6.23 గంటలకు ముగిసిన తర్వాత నింగిలోకి ప్రవేశించనుంది. ఈ జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ప్రయోగం కోసం ఇప్పటికే దాన్ని షార్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ వద్దకు తరలించారు. జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఈ జీఎస్ఎల్వీ- ఎఫ్15 రాకెట్.. 17వది కాగా.. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ కలిగిన 11వ రాకెట్ కావడం గమనార్హం. ఈ ప్రయోగం ద్వారా ఎన్వీఎస్-02.. ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఇస్రో శాస్త్ర వేత్తలు ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రయోగం ద్వారా దేశీయ నావిగేషన్ వ్యవస్థ.. నావిక్ మరింత విస్తృతం కానుందని సైంటిస్ట్‌లు వెల్లడించారు.

# హైదరాబాద్ శివార్లలో రెండు ఐటి పార్కులు

హైదరాబాదజనవరి 28 ప్రజావినికిడి:హైదరాబాద్ శివారుల్లో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏ ర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న ట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ లో రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చి న డ్యూ' సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులతో మంగళవారం సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఐటీ రంగంలో హైదరాబాద్ వేగం గా అభివృద్ధి చెందుతుంది. ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయని, అందుకే హైటెక్ సిటీ తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి, నగర శివారుల్లో ఏయే ప్రాంతాల్లో ఇందుకు అనుకూలంగా ఉన్నాయో సంబంధిత యంత్రాంగం అధ్యయనం చేస్తుందని వివరించారు. ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని, రవాణా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తామని, ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటి వరకు ప్రత్యేక పాలసీ అంటూ ఏదీ లేదని, దీని వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారని, అందుకే ప్రత్యేక పాలసీని రూపొందించాలని నిర్ణయించామన్నారు. పెట్టుబడి,




కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తామని, హైదరాబాద్ లో రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకువచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీని సంతోషంగా ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకరిస్తామని, రాబోయే అయిదేళ్లలో ఈ సంస్థ 900 మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ డా. విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్, డ్యూ వెంచర్స్ ప్రెసిడెంట్ సురేష్, పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలెరియా ఏఐ తో పన్నుల రాబడి పెరుగుదల : రాష్ట్ర ప్రభుత్వ పన్నుల వసూలు, ఇతర రాబడి మార్గాల్లో ఆదాయం నష్టపోకుండా చూసే 'అలెరియా ఏఐ' టెక్నాలజీ పనితీరు ఆసక్తికరంగా ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఇచ్చిన ప్రెజెంటేషన్ ను ఆయన తిలకించారు. ఆఫ్‌లైన్ లో పనిచేసే ఈ టూల్ ను ప్రభుత్వ విభాగాలకు సంధానిస్తే రాబడిలో నష్టపోతున్న 30 శాతాన్ని తిరిగి పొందవచ్చని సంస్థ ప్రతినిధులు ఆయనకు వివరించారు. వివిధ పథకాల్లో లబ్దిదారుల ఎంపికలో అర్హులు మాత్రమే ప్రయోజనం పొందేలా అలెరియా ఏఐ సహాయ పడుతుందని వారు వెల్లడించారు. ఫ్రాన్స్, యుఏఇ దేశాల్లో ప్రధాన కార్యాలయాలు ఉన్న ఈ టెక్నాలజీ సంస్థ పరిజ్ఞానాన్ని దేశంలో మార్కెట్ చేసేందుకు ఐబీటీ ఇన్నోవేషన్స్, ఇన్నోలాజిక్ టెక్నాలజీస్ అనుమతి పొందాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసిన వారిలో ఐబీటీ సిఇఓ మన్సూర్ అలీ ఖాన్, అలెరియా సిఇఓ ఎరిక్ లియాండ్రీ, ఇన్నోలాజిక్ సిఇఓ శివ దొండపాటి తదితరులు ఉన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ

## తొలిసారి దళితుడికి పార్టీ రాష్ట్రపగ్గాలు



సంగారెడ్డి:జనవరి 28 ప్రజావినికిడి: సిపి(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో నాలుగు రోజులుగా ఆ పార్టీ రాష్ట్ర మహాసభలు జరిగాయి. చివరి రోజైన మంగళవారం రాష్ట్ర కమిటీని ప్రతిపాదించారు. జాన్ వెస్లీని రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం స్థానంలో ఎన్నుకున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, అమరచింత ప్రాంతానికి చెందిన జాన్‌వెస్లీ డివైఎఫ్ఐ, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారు. 70 సంవత్సరాలు దాటిన వారిని రాష్ట్ర కమిటీ నుంచి తప్పించినట్లు తెలుస్తోంది.రాష్ట్ర కార్యదర్శిగా మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఏ జూలకంటి రంగారెడ్డి ఎన్నికవుతారని భావించగా, అనూహ్యంగా జాన్ వెస్లీ పేరు తెరపైకి వచ్చింది. తొలిసారిగా దళిత వర్గానికి చెందిన జాన్ వెస్లీని మార్క్సిస్టు పార్టీ ఎన్నుకుంది. 60 మందితో ప్రకటించిన రాష్ట్ర కమిటీలో జి.నాగయ్య, ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, టి.జ్యోతి, సాగర్, అబ్బాస్, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, పి.ప్రభాకర్, రవికుమార్, జె.వెంకటేశ్, ఎస్.రమ, భూపాల్, పి.జయలక్ష్మి, రాంపల్లి రమేష్, ఎంఎల్‌సి నర్సిరెడ్డి, రవి, కె.హిమబిందు, ఎంవి రమణ తదితరులు ఉన్నారు.

# అసంఘటిత కార్మికుల విషయంలో ప్రభుత్వ పెద్దలకు "వివక్ష" ఎందుకని

## ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ...




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
"కూటికోసం కోటి విద్యలు" అసంఘటిత కార్మికుల శక్తి,సామర్థ్యానులను వినియోగించుకోవడంలో విఫలమైన ప్రభుత్వాలు. రెక్కాడితేకాని డొక్కాడని మనుషులు కూడా ఈ సమాజంలో ఉన్నారనే విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వాలు మరిచిపోవడం నిజంగా అత్యంత విచారకర విషయమే. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు,రద్దీ కూడళ్ళు, దేవాలయాలు, మసీదులు,చర్చీలు, పార్కులు,సినిమా హాళ్లు,ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపుగా అన్ని ప్రాంతాలలో అసంఘటిత కార్మికులు పొట్టకూటి కోసం పడరాన్ని పాట్లుపడుతున్నారు. అయినా వారు,వారి పొట్ట నింపుకోవడంలో విఫలమవుతున్నారు. రెక్కాడితేకాని డొక్కాడని వారిని కూడా అసంఘటిత కార్మికులు అంటారనే విషయం,ప్రస్తుత ప్రభుత్వ పెద్దలకు తెలియకపోవచ్చు. ఈ అసంఘటిత కార్మికులు,వారి పొట్ట నింపుకోవడం కోసం, పొద్దస్తమానం కష్టపడినా వంద రూపాయలు కూడా దొరకకపోవచ్చు.ఇక ఆరోజు వారికి ఉపవాసమే. ఆ తర్వాత వీరు ఆకలి మంటలను ఆపుకోలేక, సహాయం కోసం, పని కోసం ఎదురుచూసి చూసి చేసేదేమీలేక సంఘవిద్రోహులకు దొరికి మోసానికి, వంచనకు గురై బందీలుగాను, విగతజీవులుగాను మారుతున్నారు.వారి ఈ దుస్థితికి ప్రభుత్వాలది బాధ్యత కాదా?. ప్రజలచే, ప్రజల కోసం, ప్రజలయొక్క ప్రభుత్వాలు అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వాలు ఎవరికోసం,ఎవరి ఉద్ధరణ కోసం ఉన్నట్లు? ప్రజల క్షేమం,సంక్షేమం, శ్రేయస్సే మా ధ్యేయం అని చెప్తూ ప్రజల అవసరాలు,కష్టాలు, బాధలు, సవాళ్లు,సమస్యలను గాలికి వదిలేయటం ఈ ప్రభుత్వాలకు న్యాయమేనా? అని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి గారు ప్రస్తుత ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నాడు. (అసంఘటిత కార్మికులు)ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారే తప్ప,వీరికి ఉపాధి అవకాశాలు, వనరులు,ఉద్యోగ భద్రతను ఇవ్వటంలో ప్రభుత్వాలు విఫలమవ్వటమే కాక, ఉచిత పథకాలును ప్రవేశ పెడుతూ ప్రజలను సోంబేరిలుగాను, బలహీనులుగాను, బానిసలుగాను చేస్తూ, ప్రజల శక్తిసామర్థ్యాలను నిర్వీర్యం చేయడమే కాక రాష్ట్రము,దేశము అప్పుల పాలయ్యే విధంగా ప్రభుత్వ పెద్దలు ప్రవర్తిస్తున్నారు. అంతేకాక ప్రజల స్వేచ్ఛ,స్వతంత్రము, హక్కులు,బాధ్యతలు, అర్హతలను కాలరాస్తున్నారు. కనీసం ఇకనుంచైనా అసంఘటిత



కార్మికులు మరియు ప్రజల మేలు కోసం, అందరినీ ఒక కుటుంబంగా అలాగే వారి కుటుంబం గాను భావించి అందరూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదిగేందుకు కావలసిన పరిస్థితులను ఇవ్వాలని,ముఖ్యంగా విద్యను,వైద్యాన్ని ప్రజల సంపదగా ప్రకటించాలని మరియూ నిరుపేదలు, పేదలు,మధ్యతరగతి వారు ఇలా ఉన్న వారందరూ ధనికులుగా మారే సమాజ నిర్మాణం కోసం పూనుకోవాలని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి మీడియా ముఖంగా ప్రస్తుత ప్రభుత్వాలకు సూచన చేస్తున్నాడు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### :షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..

### రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ లో ఎమ్మెల్యే..




ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రతీఒక్కరు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అన్నారు.ఈ రోజు స్టేడియం నుండి ఉప రవాణా శాఖ కార్యాలయం వరకు రోడ్డు భద్రతలో భాగంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ల పై అవగాహన కార్యక్రమం ర్యాలీని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహణ కలిగి ఉండాలి.ప్రమాదాల నివారణకు ప్రజలంతా రహదారి భద్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వేగ నియంత్రణతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాల నివారణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఏసీపీ రంగాస్వామి,డిప్యూటీ కమిషనర్ సదానందం, షాద్ నగర్ రవాణా శాఖ అధికారి వాసు ,పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ పోలీస్ ఎస్సై రవీంద్ర నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,నేతలు రఘు నాయక్ అగ్గనూర్ బస్వ%శీ%,సిద్దిక్, ఇబ్రహీం, కృష్ణ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్,రవి కుమార్,తుపాకుల శేఖర్,కృష్ణ రాయికల్ శ్రీను,సీత రాములు, ఇసాక్,నరేష్, కబీర్, రవి తేజ,రాజు గౌడ్,అశోక్,విజయేందర్ రెడ్డి,లక్ష్మన్, శంకర్,వాసు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి..

### మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించిన..

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):
ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.దుబాయ్ పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం నాడు తన నివాసం వద్ద శంషాబాద్,మణికొండ నార్సింగ్ బండ్లగూడ మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కమిషనర్లతో మాట్లాడుతూ,ప్రజా ప్రతినిధుల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రత్యేక అధికారితో సమన్వయంతో పనిచేయాలని, జటిలమైన ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని వారికి సూచించారు. ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు లేకుండా అందరికీ అందుబాటులో ఉండి సమన్వయంతో ఉండి పని చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర,నార్సింగ్ కృష్ణమోహన్ రెడ్డి, మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్,శంషాబాద్ కమిషనర్ సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రశాంతల ఉద్యోగుల అసోసియేషన్ 11వ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మల్ రెడ్డి రామిరెడ్డి..





ప్రజావినికిడి,(హయత్ నగర్):తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంతల ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు బొమ్మిడి నాగిరెడ్డి గార్డెన్స్ లో 11 వార్షికోత్సవ సమావేశం ఏర్పాటు చేశారుఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ పీసీసీ కార్యదర్శి గౌరవ అధ్యక్షులు ముద్దగొని రామ్మోహన్ గౌడ్,హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం,మల్ రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన విశ్రాంతి ఉద్యోగులకు వారి సమస్యలపై నాకు తెలిపారు.ఆ సమస్యలను ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అదేవిధంగా తుర్కయంజాల్ పరిధిలో విశ్రాంతి ఉద్యోగుల కొరకై వెయ్యి గజాల స్థలాన్ని,ఇచ్చి మున్సిపాలిటీ నిధులతో భవనాలను కూడా కట్టిస్తానని హామీ ఇచ్చారు.ప్రధాన సమస్యలైన ఆసరా పెంచును తెల్ల రేషన్ కార్డు సూపర్ లగ్జరీ బస్సులో భార్యాభర్తల ఉచిత ప్రయాణం రిటైర్డ్ ఉద్యోగు చనిపోతే అంత్యక్రియలకు అప్పుడే 30,000 అందించే విధంగా దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఈనాడు మమ్మల్ని గుర్తించి మా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి సౌత్ గ్లాస్ యజమాని శైలేష్ కుమార్ అగర్వాల్ 11 లక్షల రూపాయల విరాళం అందజేత..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపుతో పలువురు దాతలు స్పందిస్తున్నారు.ఈ నేపద్యంలో ఫరూఖ్ నగర్ మండలం చింత గూడ గ్రామంలోని సౌత్ గ్లాస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాని శైలేష్ కుమార్ అగర్వాల్ నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ కళాశాలకు 11 లక్షల రూపాయలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ ప్రాంతంలో విద్య అభివృద్ధికై సహకరిస్తున్న దాతల సహకారంతో మరువలేనిది అని పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు ను అందించడం కోసం తన వంతు ప్రయత్నంగా జూనియర్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్య,వైద్యానికి పెద్ద పీట అని వేస్తానని తెలిపారు.అనంతరం శైలేష్ కుమార్ అగర్వాల్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అగ్గనూర్ బస్వ%శీ%,శ్రీకాంత్ రెడ్డి, సాదిక్,శేఖర్ గౌడ్,గిరి గౌడ్ తుపాకుల శేఖర్, శ్రీహరి,సీత రాములు తదితరులు పాల్గొన్నారు.

# దళిత సమాజం పై ఎందుకు ఇంత వివక్ష కాంగ్రెస్ పార్టీకి..

**పద్మా అవార్డులకు మందకృష్ణ పేరును ను రేవంత్ రెడ్డి ఎందుకు సిఫార్సు చేయలేదు..దళితుల కు సముచ్చిత స్థానం ఒక్క బీజేపీ పార్టీ తోనే సాధ్యం..**

**యెంకనోళ్ళ వెంకటేష్"బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..నాడు బాబు జగ్జీవన్ రామ్ ప్రధాని కాకుండా అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ..**

**అంబేద్కర్ కు భారత రత్న పురస్కారం ఇవ్వకుండా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ..విట్యాల నరసింహ" బీజేపీ ఎస్సీ మోర్చ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
బీజేపీ పార్టీ ఎస్సీ మోర్చ షాద్ నగర్ అసెంబ్లీ కన్వీనర్ అంతిగారి నరేష్ అధ్యక్షతన స్థానిక బీజేపీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్మరియు ఎస్సీ మొర్చ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నరసింహ,ఎస్సీ మోర్చ షాద్ నగర్ మున్సిపల్ అద్యక్షులు గంగాపురి సురేష్,ఎస్సీ మోర్చ పరూక్ నగర్ మండల అద్యక్షులు సంగెం శ్రీకాంత్,కొందుర్గ్ మండలం ఎస్సీ మోర్చ అద్యక్షులు కృష్ణ,సీనియర్ నాయకులు బొబ్బిలిగామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారుయెంకనోళ్ళ వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఎస్సీ సమాజం పైన ముఖ్యంగా మాదిగ జాతి పైన కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఇంత వివక్ష అని,పద్మా అవార్డు లకు మందకృష్ణ మాదిగ పేరును కేందానికి రేవంత్ రెడ్డి ఎందుకు సిఫార్సు చేయలేదని ప్రశ్నించారు కేంద్రప్రభుత్వం మందకృష్ణ మాదిగ ప్రజా పోరాటాలను గుర్తించి పద్మశ్రీ అవార్డు తో గౌరవిస్తే కాంగ్రెస్ కు ఎందుకు కడుపుమంట,ఎందుకు జీర్ణించుకోలేక పోతున్నారు అని తెలిపారు.
ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత,అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం లోనే మొదటగా అమలు చేస్తానని నమ్మపలికి ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని ఆరోపించారుగతంలో కూడా బాబు జగ్జీవన్ రామ్ ప్రధాని కాకుండా అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ,దళిత సమాజాన్ని ముఖ్యంగా మాదిగ జాతి పై ఎందుకు ఎంత అక్కసు కాంగ్రెస్ పార్టీ కి అని ఆవేదన వ్యక్తం చేశారు.సొంత కాంగ్రెస్ ప్రదానుల ను సైతం అవమానించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని,పీవీ నరసింహారావు కు భారత రత్న పురస్కారం ఇచ్చి గౌరవించిన ఘనత బీజేపీ పార్టీకే దక్కుతుందని అన్నారు.విట్యాల నరసింహ మాట్లాడుతూ, నాడు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను,బాబు జగ్జివన్ రామ్ ను ఎలా అవమానించిందో స్వతంత్రం వచ్చి డెభై ఐదు సంవత్సరాలు గడుస్తున్నా దళితుల పైన మాదిగ జాతి పైన వివక్ష దోరణి మారలేదని అన్నారుబీజేపీ పార్టీనే దళితుల అభివృద్ధి అభ్యున్నతికి కృషి చేస్తుందని జీర్ణించుకోలేక,ప్రజలను పక్క దారి మళ్ళిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు
బీజేపీ పార్టీ అంబేద్కర్ కు భారత రత్న ఇచ్చి గౌరవించింది,ఆయన ఫోటోను బీజేపీ పార్టీ హయంలోనే పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో పెట్టింది,ఈ రోజు కూడా మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు తో గౌరవించింది బీజేపీ పార్టీ నరేంద్రమోదీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నాడని,బీజేపీ పార్టీ నే దళితుల అభివృద్ధికి కట్టుబడి వుందని,తెలిపారు.

# గోడపత్రికను ఆవిష్కరించిన గ్రామస్తులు..



ప్రజావినికిడి,(ఉప్పునుంతల): గోడపత్రికను ఆవిష్కరించిన గ్రామస్తులు ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే రథసప్తమి వేడుకలకు గాను దేవాలయ కమిటీ నేడు అనగా మంగళవారం మధ్యాహ్నం రథసప్తమి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సంబరాలకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేడు వెలుతురు మాజీ సర్పంచ్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విజయవంతం చేసినట్టు ఈ సంవత్సరం కూడా విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అక్రమ నిర్మాణాలకు . కేరాఫ్ అడ్రస్ చౌదరిగుడా గ్రామం






- చౌదర్ గూడలో 111జీవోలో భారీ అక్రమ ప్రహరీ గోడ నిర్మాణం
- 111జీవో నిబంధనలకు తూట్లు పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి
- పంచాయతీ అధికారుల అవినీతితో దర్జాగా నిర్మాణం
- 111జీవో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై గ్రామ
- పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలి :చౌదర్ గూడ గ్రామ ప్రజలు..

ప్రజావినికిడి,(శంషాబాద్):
:గ్రామ కార్యదర్శి స్పెషల్ అధికారాలు ఉన్నాయన్న ధీమాతో 111జీవోలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోందని చౌదర్ గూడా గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే..శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ రెవెన్యూలో111జీవో పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని 111జీవోలో ఉన్నప్పటికీ కొందరు బడా వ్యాపారులు111జీవోను తుంగలో తొక్కి యదేచ్ఛగా దర్జాగా అక్రమ భారీ ప్రహరీ గోడ నిర్మాణం నిర్మిస్తున్నారు.అయితే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన పంచాయతీ కార్యదర్శి నిబంధనలు ఉల్లంఘించి అక్రమార్కులకు వత్తాసు పలకడం ఏమిటని చౌదర్ గూడ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం వలన గ్రామంలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయని గ్రామంలో పూకార్లు షికార్లు హొరేతుతున్నాయని అన్నారు.దీంతో అక్రమ నిర్మాణాలకు అడ్డాగా చౌదర్ గూడ గ్రామం శంషాబాద్ మండలంలోని మొదటి స్థానంలో ఉందని గ్రామ ప్రజల ఆరోపించారు.ఇప్పటికైనా జిల్లా,మండల స్థాయి ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పంచాయితీ కార్యదర్శికి భారీ ఎత్తున ముడుపులు చెల్లించుకున్నారని ఆరోపణలు కొక్కోలుగా వినిపిస్తున్నాయి.? అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామంలో పనులు మానేసి అక్రమార్కులకు వంత పాడడం సిగ్గుచేటు అని చౌదరిగుడా గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.111నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ భారీ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుంటే గ్రామ పంచాయతీ కార్యదర్శి ముడుపులు తీసుకొని పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.పంచాయతీ కార్యదర్శికి పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోని గ్రామ కార్యదర్శిపై పలు అనుమానాలకు తావిస్తోందని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా వెంటనే రంగారెడ్డి జిల్లా డిపిఓ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీది సనాతన ధర్మానికి హిందుత్వానికి వ్యతిరేక భావజాలం

**గంగానదిలో స్నానం చేస్తే మతతత్వం కనిపిస్తుందా..?**

**వాటికన్ సిటీ, ఇఫ్తార్ విందువులకు పోతే దారిద్ర్యం పోతుందా..?**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే వాఖ్యలను విమర్శించిన శ్రీవర్ధన్ రెడ్డి..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
సోమవారం మధ్యప్రదేశ్ లో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే గారు గంగలో మునక వేస్తే దారిద్ర్యం నశిస్తుందా అని చెసిన వాఖ్యలను శ్రీవర్ధన్ రెడ్డి తీవ్రముగా ఖండించారు.మొదటి నుండి కూడా సనాతన ధర్మానికి హిందు ధర్మానికి వ్యతిరేక భావజాలం కాంగ్రెస్ పార్టీది అని అన్నారు.ప్రపంచమంతా కూడా కుల మతాలకు అతీతంగా ఎంతో మంది కుంభమేళ లో పాల్గొని గంగలో స్నానం చేస్తున్నారని, భక్తి భావన చాటుకుంటున్నారని ఈ కుంభమేళా కారణముగా ఎంతో మందికి ఉపాధి,హెూటల్స్,టూరిజం పైన ఆధారపడిన వారికి ఎంతో ఉపాధి ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుందని దాన్ని డిగ్రేట్ చేయటమే కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశమని అన్నారు.సనాతన ధర్మం అనేది ఆధ్యాత్మిక భావన,హిందువులకు విశ్వాసమని వేల సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి గొప్ప హిందూ ధర్మాన్ని వ్యతిరేకంగా బహిరంగ సభలో ఏ విధంగా మాట్లాడుతున్నారో దేశంలో ఉన్న హిందువులందరు కూడా అర్థం చేసుకోండి మరియు కాంగ్రెస్ పార్టీ లో ఉన్న హిందువులు కూడా అర్థం చేసుకోవాలని అన్నారు.ఇఫ్తార్ విందువులకు పోతే దారిద్ర్యం పోతుందా,వాటికన్ సిటీ లో పాల్గొంటే పేదరికం పోతుందా..? అని ప్రశ్నించారు.అన్ని మతాల యొక్క విశ్వాసలను కాపాడాల్సినటువంటి పార్టీ కేవలం,హిందూ ధర్మానికి హిందూ సంప్రదాయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ విధానం ఉందని కార్గే గారి ఆలోచన విధానం తో ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న రాష్ట్రాలలో పూర్తిగా సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## ఎట్టకేలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణానికి భూమి కేటాయింపు ఉత్తర్వులు జారీ..

**కళాశాల భూమి కేటాయింపు కై ప్రత్యేక చొరవ చూపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పాలి టెక్నిక్ కళాశాల భూమి కేటాయింపు ఉత్తర్వులను కలెక్టర్ జారీ చేశారు.ఫరూఖ్ నగర్ మండలంలోని లింగారెడ్డి గూడ గ్రామంలోని అలీ సాబ్ గూడ శివారు లోని సర్వే నంబర్ 21 లో పాలిటెక్నిక్ కళాశాలకు 3-00 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ -109 ద్వారా కేటాయించింది. అట్టి జిఓ ఆధారంగా తేదీ 27.01.2025 నాడు ప్రొసీడింగ్ నెం. %LCI%/255/2024 ద్వారా జిల్లా కలెక్టర్ భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తూ ఉన్నత విద్య శాఖ (హైయర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ )కి భూమిని కేటాయింపు పూర్తి చేయలని స్థానిక ఫరూఖ్ నగర్ తహసీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. పై భూమి కేటాయింపు విషయం లో సేరి కల్చర్ డిపార్ట్మెంట్ నుంచి భూమి బదలాయింపు ఉత్తర్వులు పొందే విషయంలో స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, కీలకంగా వ్యవహరించారు. శాఖల అధిపతులతో మాట్లాడి భూమి కేటాయింపుకై మార్గం సుగమం చేశారు. కావున స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వర్, శాఖధిపతులు విజయ్ కుమార్,లక్ష్మయ్య ప్రసాద్,ఏవో శీతల్ తదితర సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తదితరులు షాద్ నగర్ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు.

## నాగోల్ ఇన్స్పెక్టర్ సూర్య నాయక్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమం..








ప్రజావినికిడి,(నాగోల్): రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా మంగళవారం రోజు సాయంత్రం నాగోల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నాగోల్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఆటో డ్రైవర్ల అందరూ నియమాలు కచ్చితంగా పాటించాలని రోడ్ యాక్సిడెంట్లు తగ్గించాలని వాళ్లకు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగోల్ ఇన్స్పెక్టర్ సూర్య నాయక్ ఎస్సైరమేష్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నాగోల్ చెరువు సుందరి కరణకు నిధులు విడుదల చేయాలి

**:కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..**




ప్రజావినికిడి,(నాగోల్):
మంగళవారం రోజు జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఐఏఎస్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నాగోల్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,నాగోల్ డివిజన్ అభివృద్ధికి అలాగే సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కమిషనర్ నీ కోరడం జరిగింది అలాగే నాగోల్ చెరువు సుందరికరణకు నిధులు విడుదల చేయాలి అని పలు కాలనీలలో సీసీ రోడ్లు పనులు పెండింగ్ లో ఉన్నవి వాటినీ తొందరగా పూర్తి చేయాలి అని అన్నారు.సాహనుకూలంగా స్పందించిన కమిషనర్ డివిజన్ అభివృద్ధికి అతి త్వరలోనే ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది.అనంతరం కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్



తిరుమలజనవరి 28 ప్రజావినికిడి: శ్రీవారిని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ మంగళవారం దర్శించుకున్నారు. బుధవారం జీఎస్ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్ని ప్రయోగించనున్న నేపథ్యంలో ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. నారాయణన్‌కు అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. వెంకన్నను దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం కొత్త మైలురాయిని చేరుకోబోతున్నట్లు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. 1979లో శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో మ్నొదటి ప్రయోగం నిర్వహించగా.. బుధవారం నిర్వహించే ప్రయోగం వందోదని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. జీఎస్ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్ అంతరిక్షంలోకి పంపడం ద్వారా నావిగేషన్‌ను సులభంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుందని నారాయణన్ చెప్పారు. ఇప్పటివరకూ 433 విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రయోగించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. రూ.4 వేల కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ఫ్యాడ్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రయోగానికి ఈ లాంచ్ ఫ్యాడే ఉపయోగించనున్నట్లు నారాయణన్ తెలిపారు.

.................................................................

# మంత్రి నారా లోకేష్‌కు అవమానం

## వివాదాస్పందంగా అధికారుల తీరు

అమరావతి జనవరి 28 ప్రజావినికిడి: గుంటూరు జిల్లా డీఆర్సీ సమావేశంలో ఏపీ మంత్రి నారా లోకేష్‌కు అవమానం జరిగింది. సమావేశంలో అధికారులు వ్యవహరించిన తీరు సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. ఉద్యోగుల కాళ్ల వద్ద మంత్రి లోకేష్ నేమ్ ప్లేట్ ఉండటం చర్చనీయాంశంగా మారింది. వేదికపై ఉండాల్సిన రాష్ట్ర మంత్రి నేమ్‌ప్లేట్ ఉద్యోగుల కాళ్ల దగ్గర ఉంచారు. దీంతో కలెక్టరేట్ ఉద్యోగుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో సమీక్ష మండలి సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా మంత్రిగా ఉన్న లోకేష్ ఈ సమావేశానికి రాలేదు. డయాస్ మీద లోకేష్ పేరుతో ఉండాల్సిన నేమ్‌ప్లేట్‌ను తీసి ఉద్యోగస్తుల కాళ్ల వద్ద పెట్టారు అక్కడి సిబ్బంది. దీన్ని చూసి తోటి ఉద్యోగులు, మీడియా సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ, మంత్రిగా ఉన్న లోకేష్ సమావేశానికి హాజరుకానంత మాత్రాన డయాస్ మీద నుంచి ఆయన నేమ్‌ప్లటన్‌ను తీసి ఉద్యోగుల కాళ్ల వద్ద పెట్టడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. దీనిపై ఉద్యోగులు ఎలాంటి సమాధానం చెబుతారో చూడాలి.

# రాజ్యాంగాన్ని విశ్వసించని వారికి పద్మ అవార్డు ఎలా ఇస్తారు..?

## నక్సలైట్లతో ఎంతోమందని పోలీసులను బలితీసున్నాడు : ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్

హైదరాబాదజనవరి 28 ప్రజావినికిడి:



గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వాలన్న అంశంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య రెండు మూడు రోజులుగా వాగ్వాదం జరుగుతుంది. నక్సల్ భావజాలం ఉన్న వ్యక్తికి అవార్డులు ఎలా ఇస్తారని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నిస్తుంటే.. గద్దర్‌కు అవార్డు ఎందుకు ఇవ్వరని సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను నిలదీస్తూనే ఉన్నారు. పద్మ అవార్డుల ఎంపికై తెలంగాణలో మొదలైన ఈ చిచ్చు ఇప్పుడు ఆంధ్రాకు కూడా పాకింది. గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేయడంపై ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని విశ్వసించని వ్యక్తికి పద్మ పురస్కారం ఎలా ఇస్తారని నిలదీశారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేస్తే.. గద్దర్ మాత్రం నక్సలైట్లతో కలిసి ఎంతోమందిని హత్య చేయించారని విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. గద్దర్‌ను ఎల్‌టీటీ ప్రభాకరన్, నయీమ్‌తో పోల్చారు. అనేక మంది పోలీసులను చంపిన కేసులో కోర్టులకు తిరగలేనని రాష్ట్రపతికి గద్దర్ లేఖ రాసుకున్నారని గుర్తుచేశారు. గద్దర్ కుమార్తె వెన్నెల ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారు కాబట్టి గద్దర్‌కు పద్మ పురస్కారం ఇవ్వాలా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. రాజీవ్‌గాంధీని చంపిన వారికి కూడా పద్మ పురస్కారం ఇవ్వమంటారా అని ప్రశ్నించారు. గద్దర్‌కు ఎల్‌టీటీ తీవ్రవాదులకు తేడా లేదని వ్యాఖ్యానించారు. మాజీ మావోయిస్టు, రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన వ్యక్తికి ఏ హోదాలో పద్మ అవార్డు ఇవ్వాలని అడుగుతున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై విష్ణువర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఉగ్రవాదాలకు కూడా పద్మ అవార్డులు అడుగుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పద్మ అవార్డుల గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ తెలియని వాళ్లు రేవంత్‌కు సలహాలు ఇస్తున్నట్లు ఉందని అన్నారు.

.........................................................

# వైద్యుల నిర్లక్ష్యానికి మహిళ బలి

అమరావతిజనవరి 28 ప్రజావినికిడి: తెనాలిలో వైద్యుల నిర్లక్ష్యానికి ఓ మహిళ ప్రాణం కోల్పోయింది. కుటుంబ నియంత్రణ కోసం వచ్చిన ఆమెకు వైద్యులు ఆపరేషన్ చేశారు. అది వికటించడంతో గాజుల పావని(32) అనే మహిళ మృతి చెందింది. ఈ ఆపరేషన్ చేయడంలో వైద్యుల నిర్గక్షం స్పష్టంగా కనిపిస్తోంది. ఆపరేషన్ చేసే సమయంలో వైద్యులు చిన్న ప్రేగుకు, యూరినరీ బ్లాడర్‌కు గాయం చేశారు. దీంతో ఆమె శరీరం విషతుల్యమై షాక్‌లోకి వెళ్లింది. అప్రమత్తమైన వైద్యులు హుటాహుటిన గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ ఆమె మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని శవాగారానికి తరలించారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే పావని చనిపోయిందని బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. వైద్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

.........................................................................

# తెలంగాణ అమ్మాయి..ప్రపంచ రికార్డు

హైదరాబాద్ జనవరి 28 ప్రజావినికిడి:
మహిళల అండర్ 19 టి20 వరల్డ్‌కప్‌లో భారత్ తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 150 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టీమిండియాకు ఇది వరుసగా నాలుగో విజయం కావడం గమనార్హం. తెలంగాణ ఆణిముత్యం గొంగడి త్రిష ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోరును సాధించింది. త్రిష అద్భుత సెంచరీతో జట్టును ఆదుకుంది. తర్వాత లక్ష్ఛేదనకు దిగిన స్కాట్లాండ్ 14 ఓవర్లలో కేవలం 58 పరుగులకే కుప్పకూలింది. క్లిష్టమైన లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన స్కాట్లాండ్‌కు ఆరంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ప్రారంభం నుంచే భారత బౌలర్లు అద్భుత బౌలింగ్‌ను కనబరిచారు. వరుస క్రమంలో వికెట్లను పడగొడుతూ ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను హడలెత్తించారు. స్కాట్లాండ్ టీమ్‌లో ఓపెనర్లు పిప్పా (12), వాల్‌సింగమ్ (12)లతో స్ర్పొల్ పిప్పా (11)లు మాత్రమే రెండంకెల స్కోరును అందుకున్నారు. మిగతా బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. భారత బౌలర్లలో ఆయూషి 8 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లను పడగొట్టింది. సెంచరీ స్టార్ త్రిష



బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. ఆరు పరుగులకే మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. వైష్ణవి శర్మ మరోసారి సత్తా చాటింది. ఐదు పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకుంది. భారత బౌలర్ల ధాటికి స్కాట్లాండ్ ఇన్నింగ్స్ 58 పరుగుల వద్దే ముగిసింది.

## అదరగొట్టిన త్రిష

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు తెలంగాణ యువ సంచలనం గొంగడి త్రిష అండగా నిలిచింది. మరో ఓపెనర్ కమలినితో కలిసి స్కాట్లాండ్ బౌలర్లను హడలెత్తించింది. కమలిని సమన్వయంతో బ్యాటింగ్ చేయగా త్రిష ఆరంభం నుంచే దూకుడును ప్రదర్శించింది. అద్భుత బ్యాటింగ్‌తో అభిమానులను కనువిందు చేసింది. త్రిషను కట్టడి చేసేందుకు ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వరుస ఫోర్లు, సిక్సర్లతో త్రిష హోరెత్తించింది. కమిలిని కూడా అద్భుత బ్యాటింగ్‌తో అలరించింది. ఒకవైపు వికెట్‌ను కాపాడుకుంటూనే చెత్త బంతులను బౌండరీలకు తరలించింది. అంతేగాక త్రిషకు ఎక్కువ సేపు స్ట్రయిక్ లభించేలా చూసింది.
ఇద్దరు అద్భుత సమన్వయంతో ఆడి జట్టును పటిష్టస్థితికి చేర్చారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన కమిలిని 42 బంతుల్లో 9 ఫోర్లతో 51 పరుగులు చేసింది. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యంలో పాలుపంచుకుంది. మరోవైపు చెలరేగి ఆడిన త్రిష రికార్డు సెంచరీని నమోదు చేసింది. దూకుడుగా ఆడిన త్రిష 59 బంతుల్లోనే 13 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 110 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఇదే సమయంలో సానియా చల్కె 29 (నాటౌట్)తో కలిసి రెండో వికెట్‌కు అభేద్యంగా 61 పరుగులు చేసింది. ఇదిలావుండగా త్రిష ఈమ్యాచ్‌లో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. అండర్ 19 వరల్డ్‌కప్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పింది. ఇప్పటి వరకు ఏ ఒక్క బ్యాటర్ కూడా ఇలాంటి ఫీట్‌ను సాధించలేదు.

# 75 ఏళ్ల సుప్రీం కోర్టు

హైదరాబాద్ జనవరి 28 ప్రజావినికిడి:
%సుప్రీం కోర్టుకు సోమవారంతో 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవ ధర్మాసనానికి ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యం వహిస్తూ, 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా, ప్రపంచంలో అత్యంత చైతన్యమంతమైన సర్వోన్నత న్యాయస్థానంగా రూపుదిద్దుకున్న 'సిసలైన ప్రజా న్యాయస్థానం' ఇది అని అభివర్ణించారు. 'ఒక ఫెడరల్ కోర్టు వారసురాలుగా 1950లో ప్రస్థానం మొదలు కాగా, ప్రపంచంలోనే అత్యంత చైతన్యమంతమైన, పటిష్ఠమైన సర్వోన్నత న్యాయస్థానంగా ఇది రూపుదిద్దుకొంది. ప్రపంచ వేదికపై మన సుప్రీం కోర్టును నిలిపేది ఏమిటంటే సిసలైన ప్రజా న్యాయస్థానంగా దీని విశిష్ట లక్షణం' అని ఆయన పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు 1950 జనవరి 26న సర్వోన్నత న్యాయస్థానం అస్తిత్వం మొదలైంది. కోర్టు ఆ తరువాత 28న ప్రారంభోత్సవం జరిగింది. ఇది ఆదిలో పాత పార్లమెంట్ భవనంలో పని చేసి, 1958లో తిలక్ మార్గ్‌లోని ప్రస్తుత భవనానికి



మారింది. రాజ్యాంగ ప్రస్థానం మొదలైన తరువాత గడచిన 75 ఏళ్లలో సుప్రీం కోర్టు పరివర్తన చెందిందని, అయినా తన పునాది ధ్యేయం మార్చుకోలేదని జస్టిస్ ఖన్నా చెప్పారు. 'ఈ పరివర్తన ప్రగాఢ గుర్తింపును ప్రతిబింబిస్తున్నది న్యాయం సూత్రప్రాయంగాను, ఆచరణాత్మకంగాను ఉండాలన్నది. ఆ విధంగా వ్యవహరించడంలో ఇది కోట్లాది మంది భారతీయుల సజీవ వాస్తవికత సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే రాజ్యాంగబద్ధ వాగ్దానాన్ని ప్రతిబింబిస్తోంది' అని ఆయన పేర్కొన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ప్రస్థానం హక్కుల్లో గణనీయమైన మార్పును ప్రతిబింబిస్తుండగా, మూడు సవాళ్లు ప్రధానంగా దృష్టిని ఆకర్షించాయని సిజెఐ చెప్పారు. 'మొదట, బకాయిల భారం న్యాయాన్ని ఇప్పటికీ జాప్యం చేస్తోంది. రెండవది, పెరుగుతున్న దావా ఖర్చులు అసలు అందుబాటుకు ముప్పు తెస్తున్నది.
మూడవది, బహుశా అత్యంత ప్రాథమికమైనది అసత్యాన్ని ఆచరించినప్పుడు, ఆ ప్రదేశంలో న్యాయం మనజాలదు' అని సిజెఐ ఖన్నా అన్నారు. ఈ సవాళు ,, న్యాయ సాధనలో తదుపరి సరిహద్దుగా మారాయని ఆయన అన్నారు. సుప్రీం కోర్టు వజ్రోత్సవ సంవత్సరం సందర్భంగా సమావేశమైన ఉత్సవ ధర్మాసనంలో సిజెఐ కూడా ఉన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ప్రజలకు అందుబాటులోనే. ఈ కోర్టు గదుల్లో విభిన్న న్యాయమూర్తులతో అందుబాటులో ఉంటున్నదని సిజెఐ ఖన్నా తెలిపారు. సుప్రీం కోర్టు 75 ఏళ్ల ప్రస్థానం గురించి ఖన్నా ప్రస్తావిస్తూ, కోర్టు న్యాయ మీమాంసలో ప్రతి దశాబ్ది పలు మైలురాయి తీర్పులతో మన దేశంలో ఎదుర్కొన్న సవాళ్లకు ప్రతీకగా నిలిచిందని తెలియజేశారు.

# నేడు మౌని అమావాస్య.. పితృదేవతలకు ప్రీతికరం

ప్రయాగరాజ్,జనవరి 28 ప్రజావినికిడి:
ఈ నెల 29న మౌని అమావాస్య రానుంది. కుంభమేళా జరుగుతున్న వేళలో ఈ అమావాస్య ప్రత్యేకమైనదిగా పురాణాలు పేర్కొంటున్నాయి. మౌని అంటే సంస్కృతంలో మౌనంగా ఉండటం. ఈ దినాన మౌనదీక్ష పాటించాలి. ఎవరితోనూ మాట్లాడకుండా పూర్తిగా మౌనంగా ఉండాలి. మహాశివరాత్రి ముందు వచ్చే అమావాస్య కావడంతో సాధువులు, యోగసాధకులు దీన్ని పవిత్రంగా పరిగణిస్తారు. శాస్త్రాల ప్రకారం మన ఆలోచనలకు మూలబిందువు చంద్రుడు. అమావాస్య కావడంతో ఆ రోజున చంద్రుని ప్రభావం ఉండదు. అందుకనే మన నోటి నుంచి వచ్చే మాటలపై
నియంత్రణ ఉండదు. వీటి నియంత్రణకే పూర్తిగా మౌనం పాటించాలి. మన మనసుపై నియంత్రణ లేకపోతే ఏం మాట్లాడుతామో ఏం చేస్తామో తెలియదు. అందుకే పూర్తిగా మౌనంగా ఉండాలి. దీంతో అంతఃశుద్ధీకరణ జరుగుతుంది. మాటలపై నియంత్రణ ఎలా ముఖ్యమో భగవద్గీతలోని ఒక పద్యం ఇలా వివరిస్తుంది.
మానవునికి అతని మనస్సే పెద్ద సాయం చేస్తుంది. ఏ నిర్ణయమైనా మనసే మంచిదో కాదో చెబుతుంది. దీని ప్రకారంగా మనల్ని మనం బాగు చేసుకోవాల్సివుంటుంది. అంతేగాని పెడమార్గం పట్టరాదు. పరిపూర్ణమైన మనసు మిత్రుడిగా ఉంటుంది. కలుషితమైతే శత్రువుగా మారుతుంది. ఆధ్మాత్మికంగా ఈ రోజు గంగానదిలో ప్రత్యేకించి త్రివేణి సంగమంలోని జలాలు అమృతంతో సమానంగా ఉంటాయి. ఈ సమయంలో పుణ్యస్నానమాచరిస్తే ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుంది ఇంత పవిత్రదినం కావడంతో ఈ రోజే కొత్తగా నాగ సాధువుల్లో చేరేవారికి దీక్షఇస్తారు. రావిచెట్టు నీడలో




దీపాలు వెలిగించి పితృదేవతలకు తర్పణం కూడా పెట్టాలి. హిందూ సంప్రదాయంలో అమావాస్యకు ప్రాధాన్యత ఉంది. ఆ రోజున విష్ణుమూర్తి, సూర్యభగవానులను పూజిస్తారు. ముఖ్యంగా పుష్య అమావాస్య లేదా మౌని అమావాస్య మరింత ప్రత్యేకమైంది. ఈ రోజున రాగిగిన్నెలో స్వచ్ఛమైన నీరు, ఎర్ర చందనం, ఎర్రటి పూలు వేసి.. ఆ నీటిని సూర్యుడికి సమర్పించాలి. పూర్వీకుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఉపవాసం ఉండి దానధర్మాలు చేయాలి. తులసి మొక్కను పూజించి, తులసికోట చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల పితృ దేవతల దోషాలేమైనా ఉంటే తొలగిపోతాయి. పురాణ కథనం ప్రకారం అమావాస్య రోజున గంగమ్మ తల్లి అమృతంగా మారి ఆకాశం నుంచి కిందికి దిగివస్తుంది. ఈ రోజున గంగానదిలో స్నానం చేస్తే పరమపుణ్యమని, అలా అవకాశం లేకుంటే మరే నదిలోనైనా స్నానం చేయాలన్నది పెద్దల మాట. పుష్య అమావాస్య రోజున చేసే సత్కార్యాలకు గొప్ప ఫలితాలు లభిస్తాయి. ఈ అమావాస్యను లఘు పితృపక్షంగా పరిగణిస్తారు. ఈ రోజున భగవద్గీత పఠించాలి. రావిచెట్టుకు నీరుపోసి, దాని వద్ద దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల కూడా పితృదేవతలకు పుణ్యలోక ప్రాప్తి కలుగుతుంది. ఈ క్రమంలో మహా కుంభమేళా దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే.. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది.. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినం.. మహాకుంభ మేళలో స్నానమాచరించడమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య రోజున అందరూ షాహి స్నాన్ ఆచరిస్తారు..మౌని అమావాస్య ధ్యానానికి జ్ఞానానికి చిహ్నం. ఆరోజు మౌనంగా వుంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు. మహాకుంభమేళానే ఎంతో మహిమాన్వితం. ఇక ఈసారి మౌని అమావాస్య కలిసిరావడం మరెంతో శుభప్రదం..ప్పటికే మహా కుంభ మేళాలకు కోట్లలో తరలి వస్తున్నారు భక్తులు.ఇక మాఘ మాస మౌన అమావాస్య ఒక్కరోజే పది కోట్లకు మంచి భక్తులు తరలి వస్తారనేది అంచనా. మౌన అమావాస్య కోసం భారత రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# పాత్ర కోసం ఏదైనా చేస్తావా.?

## చేదు అనుభవం గురించి నోరువిప్పిన నటి

క్యాస్టింగ్ కౌచ్ పై మరో హీరోయిన్ గళం విప్పింది. దక్షిణాది సినిమా పరిశ్రమలో ఒక డైరెక్టర్ తనను కమిట్మెంట్ అడిగాడంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆమిర్ ఖాన్ బ్లాక్ బస్టర్ మూవీ 'దంగల్'లో అమిర్ కూతురి పాత్రలో నటించిన ఫాతిమా సనా షేక్ ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కాస్టింగ్ కౌచ్ అనుభవం గురించి మాట్లాడింది 'దంగల్' చిత్రంలో నటించి ఓవర్ నైట్ క్రేజ్ తెచ్చుకుంది నటి ఫాతిమా సనా షేక్. అయితే చాలామందికి తెలియని ఈ విషయం ఏమిటంటే ఈ అందాల తార ఒక తెలుగు సినిమాలోనూ నటించింది. ' సౌత్ ఇండియన్ సినిమాల్లో నటిస్తే బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు వస్తాయి. అదే కారణంతో కొన్ని సౌత్ ఇండియన్ సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నాను. కానీ అక్కడ నాకు చేదు అనుభవం ఎదురైంది. హైదరాబాద్‌లో సినిమా ఆడిషన్ ఉంటుందని, ప్రొఫైల్ పంపమని నా స్నేహితుడు చెప్పాడు. అలాగని నా ఫోటోలు పంపితే.. నాకు ఫోన్ చేసిన వ్యక్తి 'ఈ పాత్ర కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా?' అని అడిగాడు. అతని ఉద్దేశం నాకు అర్థమైంది. కానీ, అర్థం కానట్టు, 'ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డాను. పాత్రకు కావాల్సినంత పని చేస్తాను' అని అన్నాను. కానీ అతను పదేపదే అడుగుతూనే ఉన్నాడు 'ఏదైనా చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా'? నేను కూడా అతని ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోలేని విధంగా సమాధానమిస్తున్నాను. కానీ చివరికి అతను చిరాకుపడి ఫోన్ కట్ చేసాడు' అని ఫాతిమా తనకు ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకుంది. హైదరాబాద్‌లో ఓ నిర్మాతను కలిసిన సమయంలో ' ఇక్కడ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడుతారు. మీకు తెలుసా.. ఇక్కడ మీరు కొందరిని కలవాల్సి ఉంటుంది అనేవాళ్లు. ఆ విషయం నేరుగా చెప్పేవాళ్లు కాదు. ఎలా చెప్పినా వారి ఉద్దేశమైతే అదే అని తెలిసిపోయేది' అని ఫాతిమా తెలిపింది. దీంతో ప్రస్తుతం ఈ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# పవన్ కళ్యాణ్ పాట సీక్రెట్ కి ముహూర్తం!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా పీరియాడిక్ చిత్రం %-%హరి హరవీరమల్లు%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. పవన్ కెరీర్ లో తొలి పాన్ ఇండియా చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే సినిమాలో పవన్ ఆలపించిన %-%మాట వినాలి%-% పాట రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. మెలోడీ సాంగ్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈపాటను పవన్ కేవలం తెలుగులోనే కాదు మిగతా అన్ని భాషల్లోనూ ఆయనే ఆలపించారు. మొత్తం ఐదు భాషల్లో పాడి శ్రోతల్ని సర్ ప్రైజ్ చేసారు. అన్ని భాషల అభిమానులకు పవన్ వాయిస్ కనెక్ట్ అయింది. అయితే ఈ పాటకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ విషయాలు? అసలేం జరిగింది? పవన్ పాడటానికి గల కారణాలు ఏంటి? అన్నది రివీల్ చేయడానికి మేకర్స్ డేట్ ఫిక్స్ చేశారు. జనవరి 29న మధ్యాహ్నం 2 గంటల 10 నిమిషాలకి ఆ సాంగ్ రికార్డింగ్ మేకింగ్ వీడియో లాంచ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో అభిమానులు ఆ సమయం ఎప్పుడొస్తుందా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మరి మేకింగ్ వీడియోలో ఉన్న సీక్రెట్ ఏంటో తెలియాలి. దీన్ని బట్టి ఈ సినిమా ప్రచారం పనులు చిన్నగా మొద లైనట్లు కనిపిస్తుంది. మొన్న పాట పాడటం.. ఆ తర్వాత ఔరంగజేబు పాత్ర పోషిస్తోన్న బాబి డియోల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేయడం తెలిసిందే. వీటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకింగ్ వీడియో కూడా రిలీజ్ చేయడం విశేషం. మార్చి 28న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అంటే సినిమా రిలీజ్ కి ఇంకా రెండు నెలలు సమయం ఉన్నట్లు. ఈ సమయాన్ని ప్రచారానికి వినియోగించుకుంటున్నారు. షూటింగ్ ముగింపు దశలో ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి ఇద్దరు దర్శకులు పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. ఒకరు క్రిష్ కాగా, మరొకరు జ్యోతి కృష్ణ. అయితే ఇద్దరు వేర్వేరుగా పని చేస్తున్నారు. ప్రాజెక్ట్ నుంచి క్రిష్ ఎగ్జిట్ అయి తర్వాత జ్యోతికృష్ణ వచ్చాడు.

# అఖండ-2 నుంచి ప్రగ్యా జైస్వాల్ అవుట్

ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది. బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది.



# నాగచైతన్య 'తండేల్' ట్రైలర్


నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు . ఫిబ్రవరి 7న ఈ చిత్రం విడుదల కానుంది. కాగా ఈ నేపథ్యంలో, ట్రైలర్‌ను ఈరోజు వైజాగ్‌లో విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను చాలా ఆసక్తికరంగా కట్ చేశారు. ముఖ్యంగా నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. ఇద్దరి పెయిర్ బాగుంది. ఇద్దరి ప్రేమికుల మధ్య ఉండే సంభాషణలు కూడా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. హీరో, హీరోయిన్ ప్రేమించుకోవడం, రాజు 'తండేల్' గా మారడం, మత్స్యకారుడుగా సముద్రంలోకి వెళ్లిన రాజును సరిహద్దులో పాకిస్థాన్ సైన్యం బంధించడం... ఆ తరువాత రాజు అక్కడి నుండి ఎలా తప్పించుకున్నాడు.. నాగచైతన్య, సాయి పల్లవిలు మళ్లీ కలుసుకున్నారా? ఇలా ఇంట్రెస్టింగ్‌గా ట్రైలర్ ఉంది.

అయితే ట్రైలర్‌లో చూపించిన ఈ కథ కాకుండా సినిమాలో మరిన్ని ట్విస్ట్‌లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. అయితే కథ మొత్తం ట్రైలర్‌లో చెప్పేయడం ఈ మధ్య సినిమాల్లో సర్వ సాధారణమైంది. అయితే కొన్ని సినిమాలకు ఇదే అడ్వాంటేజీగా నిలిచింది. అయితే 'తండేల్'కు ఈ ట్రైలర్ బజ్ తీసుకొస్తుందా? సినిమాకు ఓపెనింగ్స్ ఉంటాయా? లేదా అనేది ట్రైలర్ ఆడియన్స్‌కు నచ్చడం పైనే ఆధారపడి ఉంది.



# 'రాజాసాబ్' తర్వాత సూపర్‌స్టార్‌తో మాళవిక..!

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగులో మొదటి సారి నటిస్తున్న మాళవిక మోహనన్ మరో వైపు తమిళ్, మలయాళ సినిమాల్లోనూ వరుసగా నటిస్తోంది. ఇప్పటికే కోలీవుడ్‌లో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు రాజాసాబ్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ఆమె అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో రాజాసాబ్ సినిమాలో నటిస్తున్న మాళవిక మరోవైపు మలయాళ సూపర్ స్టార్, సీనియర్ హీరో మోహన్‌లాల్ సినిమాలో నటించేందుకు కమిట్ అయ్యింది. మోహన్‌లాల్ హీరోగా సత్యన్ అంతికాడ్ దర్శకత్వంలో రూపొందబోతున్న 'హృదయపూర్వం' సినిమాలో మొదట ఐశ్వర్య లక్ష్మిని హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆమె సినిమా నుంచి తప్పుకోవడంతో ఆ స్థానంలో మాళవిక మోహన్‌ను ఎంపిక చేసినట్లుగా దర్శకుడు సత్యన్ ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా చెప్పుకొచ్చారు. అంతే కాకుండా సినిమాను ఫిబ్రవరి 10న ప్రారంభించబోతున్నామని, ఫిబ్రవరి 14 నుంచి మోహన్ లాల్ షూటింగ్‌లో జాయిన్ కానున్నట్లు ఆయన తెలియజేశారు మోహన్‌లాల్, మాళవిక కాంబోలో రూపొందబోతున్న 'హృదయపూర్వం' అనే ఈ సినిమా పూణేలో జరిగే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందబోతుంది. ఈ సినిమాలో చింతా విష్టయ్య, సంగీత్ ప్రతాప్, సిద్దిక్, జనార్ధనన్‌లు నటించబోతున్నారు. పూణెలో సినిమా యొక్క కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నట్లు మేకర్స్ చెప్పుకొచ్చారు. మోహన్‌లాల్ వరుసగా సినిమాలు చేస్తున్నారు. అయితే ఆయన అభిమానులు మాత్రం ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ఎదురు చూస్తున్నారు. సత్యన్ 'హృదయపూర్వం' సినిమాను విభిన్నంగా రూపొందిస్తాడనే నమ్మకం అందరిలోనూ ఉంది. అందుకే సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. 'రాజాసాబ్' సినిమాకి సంబంధించి మాళవిక మోహనన్ పాత్ర షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. ప్రభాస్‌తో కలిసి ఒక పాటలో ఈమె నటించాల్సి ఉంది. ఆ తర్వాత సినిమా విడుదల సమయంలో ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు కావాల్సి ఉంది. రాజాసాబ్ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయిన కారణంగానే మోహన్‌లాల్ సినిమాలో మాళవిక మోహనన్ జాయిన్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. రాజాసాబ్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంటే ఇక మీదట ఈ అమ్మడికి మరిన్ని పాన్ ఇండియా సినిమాల్లో ఛాన్స్ రావడం ఖాయం. అయితే సీనియర్ హీరో మోహన్‌లాల్‌తో నటించడం వల్ల యంగ్ హీరోలు ఈమెతో నటించేందుకు ఆసక్తి చూపించరేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613